విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి 5
శుక్రవారం 12 సెప్టెంబర్ 2025

# శ్రమకు తగిన ఫలితం అంచనాలకు మించి జనం



అనంతపురం, సెప్టెంబర్ 11 (అనంత ప్రభ)
అనంతపురం నిన్నటి దినము అనంతపురం లొ జరిగిన సూపర్ సిక్స్–సూపర్ హిట్ భారీ బహిరంగ సభ ను విజయకీర్తి గా చరిత్ర లొ నిలిచి పోతుంది.నగరం అంతయుపసుపుపచ్చ జెండాల నిలయంగావుంది అంటూ ప్రజల అభిప్రాయం.

కొత్తగా రాజకీయాల్లోకి వచ్చాడు... వచ్చి రావడంతోనే ఎమ్మెల్యే అయ్యాడు... ఆయనకు అనంత రాజకీయ ఓనామాలు కూడా తెలియవు... సీఎం చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సభకు నగర ప్రజల నుండి పెద్దగా స్పందన ఉండదు అని గిట్టని వాళ్ల ఎత్తిపొడుపులు... పార్టీ నాయకులలోనే కొందరు దగ్గుపాటి జన సమీకరణ చేయకుండా అడ్డు పుల్లలు.. ఇవేవీ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ పంచతంత్రం ముందు పని చేయలేదు... నగరం నుండి 60 వేల మంది హాజరు కావాలని లక్ష్యంగా పెట్టుకున్నా, అంతకుమించి జనం బహిరంగ సభకు హాజరు కావడంతో ఎమ్మెల్యే ఆనందానికి అవధులు లేకుండా పోయాయి...

సూపర్ సిక్స్ ...సూపర్ సక్సెస్ బహిరంగ సభను అనంతపురం నగరంలో ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయించారు... మహా కూటమి ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రజాప్రతినిధులు హాజరుకానుండడంతో సభ సక్సెస్ అయ్యేటట్లు చూడడంలో తన వంతు పాత్ర బలంగా ఉండాలని ఎమ్మెల్యే దగ్గుపాటి నిర్ణయించుకుని ఆ దిశగా సక్సెస్ సాధించారు...

164 మంది ఎమ్మెల్యేలు, 21 మంది ఎంపీలు... పెద్ద సంఖ్యలో కార్పొరేషన్ చైర్మన్లు కలిగిన కూటమి ప్రజా ప్రతినిధులకు వసతి సౌకర్యాలు కల్పించడం ఆషామాషీ వ్యవహారం కాదు... అయితే ఎమ్మెల్యే దగ్గుపాటి మాత్రం తానే స్వయంగా పర్యవేక్షిస్తూ... వారందరికీ ఎటువంటి అసౌకర్యం కలగకుండా సంతృప్తికర ఏర్పాట్లు చేశారు... ప్రతిరోజు సభా ప్రాంగణం వద్దకు మంత్రులతో వెళ్లి ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ వచ్చారు... ఇవన్నీ ఒక ఎత్తు, సభకు జన సమీకరణ మరో ఎత్తు..

నగరంలోని డివిజన్ ఇన్చార్జి లతో ... ప్రముఖులతో ఎమ్మెల్యే దగ్గుపాటి ముఖాముఖి సమావేశాలు ఏర్పాటు చేశారు... చిన్న పెద్ద అని తేడా లేకుండా ప్రతి ఒక్క నాయకునికి స్వయంగా ఫోన్ చేసి, బహిరంగ సభ ఎటువంటి పరిస్థితుల్లోనూ విజయవంతం కావాలని ఆదేశించారు... అందుకు తగినట్లు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా తనకు తెలియజేయాలని క్రింది స్థాయి నాయకులకు సూచించారు... ఎమ్మెల్యే ప్రసాద్ ఊహించిన విధంగానే బహిరంగ సభ రోజున పండుగ వాతావరణం తలపించేలా భారీ ఎత్తున డివిజన్ లవారిగా ఊరేగింపులుగా సభ ప్రాంగణానికి ప్రజలు చేరుకున్నారు.... దీంతో అంచనాలకు మించి భారీ జన సమీకరణ జరిగింది... నగరం నుండి వేలాదిమంది సభకు తరలి రావడంతో ఎమ్మెల్యే ఆనందానికి అవధులు లేకుండా పోయాయి..

బిసభ విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్క నాయకునికి,కార్యకర్తకు పేరుపేరునా ధన్యవాదాలు చెబుతున్నట్లు ఒక ప్రకటనలో ఎమ్మెల్యే దగ్గుబాటి తెలిపారు..

## సూపర్ హిట్ విజయోత్సవ సభ గ్రాండ్ సక్సెస్ చేసిన కూటమి పార్టీల సైనికులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు



అనంతపురం, సెప్టెంబర్ 11 (అనంత ప్రభ)
అనంతపురం లో ఎన్డీఏ ఆధ్వర్యంలో నిన్నటి రోజున నిర్వహించిన విజయోత్సవ బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్ చేసిన కూటమి పార్టీల సైనికులందరికీ పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
అనంతపురం మాసినేని గ్రాండ్ లో సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్ పై కూటమి పార్టీల ఆధ్వర్యంలో గురువారం టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నాయకులు మాజీమంత్రి గోరంట్ల బుచ్చయ్య చౌదరి ,బిజెపి సీనియర్ నాయకులు ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ,బిజెపి జిల్లా అధ్యక్షులు రాజేష్ జనసేన నుంచి పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ తోపాటు ఎంపీలు పార్ధసారథి, అంబికా లక్ష్మీనారాయణ , ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు ,కూటమి పార్టీల నాయకులతో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఎమ్మెల్యేలు అమిలీనేని సురేంద్రబాబు, ఎమ్మెస్ రాజు ,దగ్గుపాటి వెంకటప్రసాద్ ,బండారి శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.
అనంతపురంలో నిన్నటి రోజున ఎన్ డి ఏ పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్ కావడానికి కూటమి పార్టీల కార్యకర్తల కృషే ముఖ్య కారణమని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ తో పాటు రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎంపీలతో నిర్వహించిన ఎన్ డి ఏ సూపర్ సిక్స్ సభ చరిత్రలో నిలిచిపోతుందని పల్లె సింధూర రెడ్డి వెల్లడించారు. మరి ముఖ్యంగా ఆటో కార్మికులకు దసరా కానుకగా 15000 రూపాయలు వారి ఖాతాలో జమ చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ సభలో ప్రకటించడం పై సీఎం కు ,కూటమి ప్రభుత్వానికి ఆటో డ్రైవర్ల తరఫున ఎమ్మెల్యే పల్లె సింధూర హర్షం ప్రకటిస్తూ సీఎం కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రాయలసీమను రతనాలసీమగా మార్చేందుకు హంద్రీనీవా ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తానని ఈ ఐదేళ్లలో అందుకు తగిన చర్యలు తీసుకొని ఉమ్మడి అనంతపురం జిల్లాను కృష్ణాజిల్లాలతో అన్ని చెరువులను నింపి సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ జిల్లా ప్రజల తరఫున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మరి ముఖ్యంగా ఈ సభ గ్రాండ్ సక్సెస్ కు ముఖ్య కారుకులైన సత్యసాయి ,అనంతపురం ఉమ్మడి జిల్లాల ప్రజలకు కూటమి పార్టీల కార్యకర్తలకు ఎమ్మెల్యే పల్లె సింధురారెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## నా పట్టు నా అభిమానము కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



మడకశిర, సెప్టెంబర్ 11 (అనంత ప్రభ):
మడకశిర పట్టణం యాదవ కళ్యాణమంటపము నందు పట్టు పరిశ్రమ శాఖ వారు ఏర్పాటుచేసిన నా పట్టు నా అభిమానం కార్యక్రమం నందు హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి గారు అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు గారు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి గారు కార్యక్రమంలో పాల్గొని రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ఉత్తమ పట్టు రైతులను సన్మానించారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజుగారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఆగస్ట్ నెలలో మడకశిరకు వచ్చినప్పుడు పట్టు రైతుల గురించి రీలర్ల గురించి నెలకొన్న సమస్యలను వివరించడం జరిగింది.
రెండు పర్యాయాలు ముఖ్యమంత్రి వ్యవసాయ మంత్రి దగ్గర పట్టు రైతులు రీలర్ల ను కల్పించడం జరిగింది.
ఈనెల 18వ తేదీ నుంచి జరుగు అసెంబ్లీ సమావేశంలో ముఖ్యమంత్రి గారి దృష్టికి పట్టు పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను తీసుకువెళతామని రైతులకు రీలర్లకు సూచించారు.
గత వైసిపి ప్రభుత్వం పట్టు పరిశ్రమ శాఖను నిర్వీర్యం చేసి రైతులకు రీలర్లకు ప్రోత్సాహకం డబ్బులు ఇవ్వకుండా ఐదు సంవత్సరాలు కాలయాపన చేశారు.
వైసిపి ప్రభుత్వం వ్యవస్థను నిర్వీర్యం చేసినందున కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్కొక్కటిగా సమస్యలను అధిగమిస్తూ పాలనపరంగా అభివృద్ధి పరంగా గాడిలో పెట్టడం జరుగుతోంది .
పట్టు రైతులు అత్యాధునికమైన పద్ధతిలో మెళకువలు శాస్త్రవేత్తల ద్వారా నేర్చుకొని సాంకేతిక పద్ధతిలో తక్కువ ఖర్చులో పట్టు పంటను మేపాలని సూచించారు.
పూర్తిగా కేంద్ర ప్రభుత్వం10 లక్షల నిధులతో మల్బరీ షెడ్లను నిర్మించే విధంగా చూడాలని సెంట్రల్ సిల్క్ బోర్డ్ వారిని కోరడం జరిగింది.
రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో మడకశిర నియోజకవర్గంలోనూ మరియు కుప్పంలో పట్టు రైతులు ఉన్నారు. వారికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా కల్పించారు.
ఈ కార్యక్రమంలో సెంట్రల్ సిల్క్ బోర్డు అధికారులు ఒక్కలిగకార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మార్కెట్ యార్డ్ చైర్మన్ మండల కన్వీనర్లు సింగల్ విండో అధ్యక్షులు, అధిక సంఖ్యలో రైతులు నాయకులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ సభ సక్సెస్ ను వైసీపీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు



అనంతపురం, సెప్టెంబర్ 11 (అనంత ప్రభ)
అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ – సూపర్ హిట్ సభకు సక్సెస్ కావటాన్ని వైసీపీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సభ విజయవంతమైన నేపథ్యంలో ఆయన పార్టీ నాయకులతో కలసి కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, విశాఖ ఉత్తరం శాసనసభ్యులు విష్ణుకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ సభకు తాము అనుకున్న దానికన్నా ఎక్కువగా జనం వచ్చారన్నారు. ఈ సభను ఇంత విజయవంతం చేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతపురం జిల్లాలో గడిచిన ఎన్నికల్లో 14 స్థానాలకు 14 స్థానాలు గెలిచామని అప్పుడు ఎన్నికల్లో సత్తా చాటి ఇప్పుడు ఇచ్చిన హామీలు నెరవేర్చి జిల్లాలో తెలుగుదేశం బలం ఎలా ఉందో చూపించామన్నారు. ఈ సభ విజయవంతం అవడం జీర్ణించుకోలేక.. బలవంతంగా జనాన్ని తరలించామని వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఖాళీ కుర్చీలు కనిపిస్తున్నాయని అంటున్న నాయకులు ఒక్కసారి సభ ప్రాంగణం వద్దకు వచ్చి ఉంటే జనం ఏ విధంగా వచ్చారన్నది కనిపించేదన్నారు. వాస్తవంగా ఈ సభలో జనం పట్టక రోడ్లపై వేల సంఖ్యలో ఉన్నారన్నారు. కొన్ని చోట్ల ట్రాఫిక్ జామ్ అయ్యి జనం రాలేకపోయారన్నారు. మా సభ గురించి మాట్లాడే ముందు మీ పార్టీ ఉనికి ఎక్కడ ఉందో ఒకసారి చూసుకోవాలని వైసీపీ నాయకులకు కౌంటర్ ఇచ్చారు. ఈ సభకు జనం తరలి రాకుండా చేసిన కుట్రలు పని చేయలేదన్నారు. ఈ సభ వేదికగా మరోసారి ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాపై ప్రేమను చాటుకున్నారని.. జిల్లా అభివృద్ధికి ఒక బ్లూప్రింట్ రెడీ చేసామని చెప్పారన్నారు. ఇందుకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## షాపింగ్ కాంప్లెక్స్ ల పునరుద్ధరణకు అవసరమైన నిధులు మంజూరు చేసేందుకు కృషి



అనంతపురం, సెప్టెంబర్ 11 (అనంత ప్రభ)
అనంతపురం నగరంలోని పెన్నార్ భవన్ లోని (సిపిఓ కార్యాలయం ఎదురుగా) ఉన్న జిల్లా షెడ్యూల్డు కులముల సేవ సహకార సంఘం లి. కార్యనిర్వాహక సంచాలకుల వారి కార్యాలయంలో గురువారం ఆంధ్రప్రదేశ్ మాదిగ సంక్షేమ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ డా.ఉండవల్లి శ్రీదేవి ప్రెస్ మీట్ నిర్వహించారు.
ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయాన్ని తనిఖీ చేసేందుకు ఇక్కడికి రావడం జరిగిందన్నారు. ఇక్కడ కొన్ని షాపింగ్ కాంప్లెక్స్ లు ఉన్నాయని, అందులో ఎన్ని పని చేస్తున్నాయి, ఎన్ని పని చేయడం లేదు, వాటికి కావాల్సిన పునరుద్ధరణ ఎలా చేయాలి అనేదానిపై షాపులను కూడా తనిఖీ చేస్తామన్నారు. 120 షాపులు ఉండగా, 110 షాపులు కూలిపోయే స్థితిలో, మరో 10 షాపులు శిథిలావస్థ స్థితిలో ఉన్నాయని, వాటికి కావలసిన పునరుద్ధరణ కోసం అవసరమైన నిధులు కూడా మంజూరు చేస్తామన్నారు. గత ప్రభుత్వం హయాంలో 2019 నుంచి 2024 మధ్యకాలంలో నవరత్నాల పేరుతో సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించారని, ఎస్సీల అభివృద్ధిని మరిచారన్నారు. ఎస్సీ కార్పొరేషన్ కు వచ్చిన నిధులన్నీ మూడు ముక్కలాట చేశారని, డైరెక్టర్లు, ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేదని, అసైన్ భూములను కూడా లాగేసుకొని వారిని రోడ్డు మీద పడేశారని, అట్రాసిటీ చట్టాన్ని నిర్వీర్యం చేశారని, దళితుల జీవన ప్రమాణానికి ఎస్సీ కార్పొరేషన్ రుణాలు లేకుండా చేశారన్నారు. 2014 నుంచి 2019 వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బడ్జెట్లో 40 వేల కోట్లు మంజూరు చేసి సబ్ ప్లాన్ నిధులు ఇచ్చారని, గత ప్రభుత్వంలో సబ్ ప్లాన్ నిధులు ఇచ్చి దారి మళ్ళించారన్నారు. సీఎం చంద్రబాబు అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల మన్ననలు పొందాయన్నారు. అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలోనే రాష్ట్రానికి పదిన్నర లక్షల కోట్ల విలువైన పరిశ్రమల పెట్టుబడులు వచ్చాయని, డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేశామని, పోలీస్ శాఖలో ఉద్యోగాలు భర్తీ చేయడం జరుగుతుందని, ఎంతమంది బిడ్డలు ఉంటే అంతమంది చదవాలనే ఉద్దేశంతో తల్లికి వందనం చేసామని, దీపం –2 పథకం ద్వారా మూడు సిలిండర్లు అందించామని, అన్నదాత సుఖీభవ కింద రైతులకు 20వేల రూపాయలు అందిస్తున్నామని, మహిళలకు స్త్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం అమలు చేశామన్నారు. సూపర్ 6 సూపర్ హిట్ అయిందని, ఎన్డీఏ ప్రభుత్వం పరిపాలన అభివృద్ధి, సంక్షేమంతో డబుల్ సర్కార్ లాగా పనిచేస్తుందన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మహిళలకు ఉన్నతి పథకం కింద ఐదు లక్షల రూపాయల లబ్ధి చేకూరుస్తున్నామన్నారు. ఎస్సీ యువత లబ్ధి పొందేందుకు సమస్యలను కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. కార్పొరేషన్ చైర్మన్గా తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కుముద, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు

## ప్రజా ఆరోగ్య బలోపేతానికి రాయచోటిలో సత్యకుమార్ యాదవ్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు నాంది



ధర్మవరం, సెప్టెంబర్ 11 (అనంత ప్రభ)
రాయచోటి పట్టణంలో ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల భాగంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సత్యకుమార్ యాదవ్, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. మొదటగా, రాయచోటి ఏరియా హాస్పిటల్లో క్రిటికల్ కేర్ బ్లాక్ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడింది. సుమారు ₹ 2375 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ప్రధాన మంత్రి – అభిమ్ పథకం కింద ఈ క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణం చేపట్టబడుతోంది. ఆధునిక సదుపాయాలతో ఏర్పడనున్న ఈ బ్లాక్ ద్వారా అత్యవసర వైద్య సేవలు మరింత బలోపేతమై, ప్రజలకు సమయానికి ప్రాణ రక్షణ సేవలు అందించడంలో ఇది ఒక ముఖ్య మైలురాయిగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు.
ఈ సందర్భంగా, రాయచోటిలో అత్యవసర వైద్యసేవల విస్తరణ కోసం రెండు కొత్త 108 ఎమర్జెన్సీ వాహనాలను ప్రారంభించారు. ఈ వాహనాల ద్వారా తక్షణ వైద్య సహాయం అందించడమే కాకుండా, దూరప్రాంతాల ప్రజలకు కూడా వేగంగా ఆరోగ్య సదుపాయాలు చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. “ప్రతి ప్రాణం విలువైనది. 108 సేవల బలోపేతం ద్వారా ప్రజల ప్రాణాలను రక్షించడంలో మరింత వేగం, నాణ్యత వస్తుంది” అని మంత్రి అన్నారు.
తరువాత, మంత్రి రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో పర్యటించారు. ఆసుపత్రిలోని రోగులతో నేరుగా మమేకమై, వారు పొందుతున్న వైద్యసేవలపై సంతృప్తిని తెలుసుకున్నారు. ఓ పి విభాగం, ఆరోగ్య మిత్ర సేవలను సమీక్షించారు. ఆరోగ్య మిత్ర చరిత్ర సేవల జాబితాను పరిశీలించి, ప్రజల నుండి వచ్చిన సానుకూల అభిప్రాయాన్ని అభినందిస్తూ, ఆసుపత్రి సిబ్బందిని ప్రశంసించారు. అదే నిబద్ధతతో సేవలను కొనసాగించాలని సూచించారు.
ఈ పర్యటనలో భాగంగా, ఆసుపత్రిలో స్పాన్సర్స్ ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ను కూడా మంత్రి ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు భారీగా పాల్గొన్నారు

AP 4PG 09 12 2025 FRIDAY qxp_Layout 1 11-09-2025 10:44 PM Page 2



## కేజీబీవీలో ప్రత్యేక సంకల్ప కార్యక్రమం




కూడేరు, సెప్టెంబర్ 11 ( అనంతప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో జిల్లా ఐసిడిఎస్ పిడి ఆదేశాల మేరకు ఉరవకొండ డిఎం శ్రీదేవి ఆధ్వర్యంలో సంకల్ప ప్రోగ్రాంలో భాగంగ గురువారం సంకల్ప అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా బాల్య వివాహాల గురించి, వీటివల్ల కలిగే అనర్థాల గురించి, అలాగే పోక్సోచట్టం గురించి, పిల్లల హక్కుల గురించి, పౌష్టికాహారం, పరిశుభ్రత అలాగే స్కిల్ డెవలప్మెంట్, ఆరోగ్యము పోషణ, విద్య యువతి అభివృద్ధి గురించిన వివిధ అంశాల పట్ల అవగాహన విద్యార్థిలకు తెలియజేయడం జరిగినది, ఈ సంకల్ప ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిడిపిఓ ఎల్లమ్మ, జిల్లా బాలల పరిరక్షణ సమితి కౌన్సిలర్, జే సంధ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ సురేఖ, అలాగే కేజీబీవీ ఎస్ ఓ ఉమాదేవి , అంగన్వాడీ కార్యకర్త, కేజీబీవీ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది

## జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు




పుట్టపర్తి, సెప్టెంబర్ 11 (అనంత ప్రభ)
జిల్లా వ్యాప్తంగా పోలీసులు వాహనాలు గురువారం సాయంత్రం తనిఖీలు చేపట్టారు. జిల్లాలో ప్రజల భద్రత, రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ప్రతి రోజు సాయంత్రం జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు, ఫుట్ పెట్రోలింగ్ లు చేపట్టారు. ప్రధానంగా రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన చేశారు. హెల్మెట్ , సీట్ బెల్టు ధరించాలని, డ్రంకన్ డ్రైవింగ్ లకు దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసులు పలు జాగ్రత్తలు సూచనలు చేశారు.

## సమాచార శాఖ ఏడి గా బాధ్యతలను స్వీకరించిన సిహెచ్ పురుషోత్తం



పుట్టపర్తి, సెప్టెంబర్ 11 (అనంత ప్రభ)
జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులుగా సిహెచ్.పురుషోత్తం గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన నంద్యాల జిల్లా డీఐపీఆర్వోగా పని చేస్తూ సహాయ సంచాలకులుగా జిల్లాకు వచ్చారు.
ఏడి గా బాధ్యతలను స్వీకరించిన సిహెచ్ పురుషోత్తం కు సమాచారశాఖ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలు విస్తృతంగా ప్రజల్లోకి వెళ్ళేటట్లుగా ప్రచారం చేయాలని కోరారు. సిబ్బంది అంతా పరస్పరం సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. జిల్లాలో పాత్రికేయుల సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి, ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని పేర్కొన్నారు.
అంతకు ముందుగా డిప్యూటీ డైరెక్టర్ గా పదోన్నతిపై నెల్లూరు జిల్లాకు బదిలీ అయి వెళ్తున్న పి.వేణుగోపాల్ రెడ్డి ని సమాచార శాఖ సిబ్బంది ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు.
ఈ కార్యక్రమంలో ఏఈఐఈ ఎం.రామాంజనేయులు, డివిజనల్ పిఆర్వో డి మస్తాన్ సాహెబ్, సమాచార శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మాయ చేయడం బాబుకు కొత్తేమీ కాదు



కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 10 (అనంత ప్రభ)
జనాలను మాయ చేయడం సీఎం చంద్రబాబుకు కొత్తేమీ కాదని, ఎన్నికల సమ-యంలో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండానే సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అంటూ సూపర్ మోసం సభను నిర్వహించారంటూ వైఎస్సా-ర్సీపీ కళ్యాణదుర్గం సమన్వయకర్త, మాజీ ఎంపీ డాక్టర్ తలారి రంగయ్య విమర్శించారు. బుధవారం ఆయన 'సాక్షి'తో మాట్లాడుతూ.. అధికారం చేపట్టిన తర్వాత ఏడాది పాటు పథకాలు ఎగ్గొట్టి అన్ని పథకాలు ఇచ్చామంటూ మోస చేశారన్నారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలో మొదటి పథకమైన 'ఆడబిడ్డ నిధి' కింద 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకూ నెలకు రూ.1,500 ఇవ్వాల్సి ఉందన్నారు. ఈ హామీ ఇప్పటి వరకూ నెరవేర్చలేదన్నారు. జీడిపల్లి రిజర్వాయర్ నుంచి వందల కిలోమీటర్లు దూరంలో ఉన్న తన సొంత నియోజకవర్గం కుప్పానికి నీళ్లు తరలించుకెళ్లడంపై ఉన్న శ్రద్ధ, జీడిపల్లికి కూతవేటు దూరంలో ఉన్న బీటీపీకి నీళ్లిచ్చే విషయంలో ఏమైందని ప్రశ్నించారు. జిల్లా ప్రజలకు కల్పతరువుగా ఉన్న ఆర్డీటీ ఎఫ్సీఆర్ఏ రెన్యూవల్ విషయంలో ఎందుకు స్పష్టత ఇవ్వలేకపోయారని నిలదీశారు. ప్రజలను మాయ చేసేందుకే సభల పేరుతో అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడం సిగ్గుచేటన్నారు.

## సూపర్ సిక్స్ - సూపర్ హిట్ బహిరంగ సభను విజయవంతం చేసిన అనంతపురం నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు

అనంతపురం, సెప్టెంబర్ 11 (అనంత ప్రభ)
అనంతపురం నగరంలో సూపర్ 6 – సూపర్ హిట్ బహిరంగ సభను విజయవంతం చేసిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు కృతజ్ఞతలు తెలియజేశారు. బహిరంగ సభలో కూటమి పార్టీల అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారు, పవన్ కల్యాణ్ గారు, మాధవ్ గారు, కేంద్ర మంత్రులు, కూటమి పార్టీల మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పలు కార్పొరేషన్ చైర్మన్లు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కూటమి నాయకులు పాల్గొన్నారు. కూటమి నాయకుల కృషితో విజయోత్సవ సభతో అనంతపురం పేరును దేశ వ్యాప్తంగా మారు మ్రోగెలా చేసారన్నారు. అనుకున్న దానికంటే ఈ సభ ఎక్కువగా సక్సెస్ అయ్యిందన్నారు. ఈ సభను విజయవంతం చేయడానికి కృషి చేసిన నియోజకవర్గ తెలుగుదేశం రాష్ట్ర, జిల్లా, నగర




కమిటీల నాయకులు, క్లస్టర్, కోక్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లకు, కూటమి నాయకులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## దోమల మరియు లార్వా సర్వే చేపట్టిన పీహెచ్సీ సిబ్బంది

ఉరవకొండ, సెప్టెంబర్ 10 (అనంత ప్రభ)
ఉరవకొండ మండలం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ పావని పారా మెడికల్ సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలతో రెండు బృందాలు ఏర్పాటు చేసి రాకెట్ల మరియు అమిద్యాల లో జ్వరాల మరియు లార్వా సర్వే చేపట్టారు. రాకెట్లలో హెల్త్ అసిస్టెంట్ రమేష్ భవాని సి హెచ్ ఓ ఆశాజ్యోతి ఏఎన్ఎం మరియు 5 మంది ఆశా కార్యకర్తల బృందం జ్వరాల పై సర్వే నిర్వహించారు అలాగే నీటి నిల్వలు పరిశీలించి లార్వా ఉన్న నీటి లో అబేట్ ద్రావణం చల్లారు. డెంగు మలేరియా జ్వరాల గురించి అవగాహన కల్పించారు.
అలాగే అమిద్యాల లో హెల్త్ అసిస్టెంట్ నిమ్మల వెంకటేష్ ఏఎన్ఎం లు అనూష ఇందిరా ఆశా కార్యకర్తల బృందం ఇంటింటికి తిరిగి సర్వే సర్వే నిర్వహించారు
సిహెచ్ఓ నాగ రంగయ్య మలేరియా సబ్ యూనిట్



అధికారి కోదండ రామిరెడ్డి హెల్త్ సూపర్వైజర్ శేఖర్ సర్వే జరుగుతున్న రాకెట్ల మరియు అమిద్యాల ను సందర్శించి పర్యవేక్షించారు వారికి సలహాలు సూచనలు చేశారు
సర్వే పక్కగా చేసి జ్వరం వస్తున్న వారిని గుర్తించి వైద్యం అందించాలని, నీటి తొట్టెలు డ్రమ్ములలో ఎక్కువ కాలం నిల్వ నీటిని తొలిగించి దోమలు పుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు

## రెడ్స్ ఎన్జీవో మరియు ఏఐ డి డబ్ల్యుఏ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన

అనంతపురం, సెప్టెంబర్ 11 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా కేంద్రంలోని గాయత్రి కళాశాల నందు రెడ్స్ ఎన్జీవో మరియు అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో గురువారం రోజున బాల్యవివాహాలు మత్తు పదార్థాల అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్స్ ఎన్జీవో డైరెక్టర్ భానుజా మాట్లాడుతూ మైనారిటీ తీరకముందే బాల్య వివాహం చేసుకోవడం చట్టరీతే నేరమని తల్లిదండ్రులు సామాజిక ఆర్థిక కారణాలు చూపి బాల్య వ్యవహారం చేస్తున్నట్లు అక్కడక్కడ బహిర్గతం అవుతూనే ఉన్నాయని చిన్న వయ-సులోనే 18 సంవత్సరాలలోపు పెళ్లిళ్లు చేసుకోవడం ద్వారా మానసిక ఎదగదల క్షీణించడమే కాకుండా అనారోగ్య పరిస్థితులు ఎదురవుతాయని విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. అమ్మాయిలకు 18 సంవత్సరాలు అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండాకే పెళ్లి చేయాలని అంతకంటే తక్కువ వయస్సులో పెళ్లిళు చేయడం వల్ల అనేక శరీరిక మానసిక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. బల్య వివాహాల వలన పిల్లల చదువు తో పాటు కెరీర్ పాడై భవిష్యత్ అంధకారం అవుతుందనని అన్నారు. నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోలేరని ,టీనేజ్ ప్రెగ్నెన్సీ లకు కారణమవుతుంది తెలిపారు.
టీనేజ్ ప్రెగ్నెన్సీ వలన తల్లిపిల్లలలో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, శారీరిక మానసిక సమస్యలకు కారణవ-ువుతాయని అన్నారు. మానసిక ఒత్తిడి, శారీరిక అనారోగ్యంతో పాటు తొందరగా వృధ్యాపం మీదపడడం పిల్లలలో తక్కుక బరువుకల పిల్లలు పుట్టడం, నెలలు నిండని పిల్లలు పుట్టడం పుట్టాక అనారోగ్య సమస్యలతో మరణించడం జరుగుతుందని వివరించారారు. అలాగే మత్తు పదార్థాల అక్రమ రవాణా కు దూరంగా ఉండాలని వాటి వల్ల అనేక అనర్థాలకు దారితీస్తుందని వారు అన్నారు. విద్యార్థులు చిన్న వయసులోనే చదువుపై దృష్టి




సాధించాలన్నారు.ఎవరైనా తల్లిదండ్రులు బలవంతపు బాల్య వివాహానికి పాల్పడితే 1098 నెంబర్ కి ఫోన్ చేయాలని సూచించారు. అలాగే రెడ్స్ ఎన్జీవో నిర్వహించు వివిధ కార్యక్రమాలను విద్యార్థినిలకు తెలియజేయడం జరిగింది. అనంతరం గైనకాలజిస్ట్ ప్రసన్న మాట్లాడుతూ సాధారణంగా మహిళల్లో జరిగే రుతుస్రావం (పీరియడ్స్) నెల కు ఒకసారి జరుగుతుంది. కానీ అలాకాకుండా ఒక నెలకు రెండు మూడు సార్లు రుతుస్రావం (పీరియడ్స్) జరుగుతుందంటే ముందు జాగ్రత్త వహించి గైనకాలజిస్ట్ ను సంప్రదించాలని వారన్నారు. ఇర్రెగ్యులర్గా పీరియడ్స్ అవుతున్నాయి అంటే వ్యక్తిగతంగా వారి ఆరోగ్య పరిస్థితులు బట్టి ఉంటుందని అందుకే ముందు జాగ్రత్తగా డాక్టర్ ను సంప్రదించి తగు చికిత్స పొందాలన్నారు. ఇలా ఒక నెలలో అనేకసార్లు రుతుస్రావం జరిగితే జాగ్రత్త వహించాలన్నారు. ప్రతి ఒక్కరు నిత్యం పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. లేదంటే అసమతుల్యతకు దారితీస్తుందని నిత్యం ఆకుకూరలతో పాటు పౌష్టికాహారణ తీసుకుంటే రుతుస్రావం సక్రమంగా జరిగే అవకాశం ఉంటుందని ద్వారా ఆరోగ్య పరిస్థితులు మెరుగుపరచుకోవచ్చని అన్నారు. అనంతరం డాక్టర్ పల్లవి దంత వైద్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ కరేస్పాండెంట్ పార్వతి, వారి సిబ్బంది. మరియు రెడ్స్ ఎన్జీవో వారి సిబ్బంది. మరియు ఏ ఐ డి డబ్ల్యూ ఏ వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఉప ముఖ్యమంత్రిని కలిసిన జనసేన పార్టీ ఇంచార్జ్ గౌతమ్



ఉరవకొండ, సెప్టెంబర్ 11 (అనంత ప్రభ):
సూపర్ సిక్స్ – సూపర్ హిట్,బహిరంగ సభలో పాల్గొనడానికి అనంతపురం నగరానికి విచ్చేసిన జనసేన పార్టీ అధినేత ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ని హెలిప్యాడ్ నందు పూల బొకే ఇచ్చి స్వాగతం పలికిన ఉరవకొండ నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జీ గౌతం కుమార్ కలిశారు.
సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేసిన, జనసేన నాయకులకు, కూటమి నాయకులకు ,జనసేన కార్యకర్తలకు, పవన్ కళ్యాణ్ అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

## నూతన కమాండ్ కంట్రోల్ బోర్డు రూమ్ ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ



పుట్టపర్తి, సెప్టెంబర్ 11 (అనంత ప్రభ)
రాష్ట్ర గౌరవ డిజిపి గారు మరియు డీఐజీ గారి సహకారంతో పాటు ప్రభుత్వ అనుమతితో, ట్రంప్ షూలే పరిశ్రమ భాగ్యస్వామ్యంతో కమాండ్ కంట్రోల్ రూమ్, బోర్డు రూమును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో నేరాల నియంత్రణకు, నేరస్తులను గుర్తించడానికి సీసీ కెమెరాలు ఎంతో కీలకంగా వ్యవహరించనున్నాయన్నారు. కార్యాలయంలో మీడియా సెంటర్ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 2,700 కెమెరాలు ఏర్పాటుచేసి కదిరి ,హిందూపురం , మడకశిర ప్రాంతాల్లో సబ్ కంట్రోల్ రూమ్లు ప్రారంభించి వాడుకలోకి తీసుకొచ్చామన్నారు. వీటితో జిల్లాలో బందోబస్తు ఏర్పాట్లు, నేరస్తుల కదలికలపై డ్రోన్ ,సీసీ కెమెరాలతో దృష్టి పెట్టడం జరిగిందన్నారు.
అంతేగాక జిల్లా హెడ్ క్వార్టర్ లో 345 మ్యాట్రిక్స్ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. త్వరలోనే పెనుగొండ, ధర్మవరం, పుట్టపర్తిలో కూడా సబ్ కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేస్తామన్నారు.

ఎస్పీ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా జిల్లాలోని నేరస్తుల కదలికలను పోలీసులు పర్యవేక్షి-స్తుంటారని ఎస్పీ గారు తెలిపారు. అనంతరం ఎస్పీ గారు కమాండ్ కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన డయల్ 100, 112 డెస్క్ ను పరిశీలించారు. అత్యవసరమైన కాల్స్ వచ్చిన వెంటనే వాటికి ఏ విధమైన పరిష్కారం చూపుతున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

## బెల్టు షాపు సీజ్

తాడిపత్రి, సెప్టెంబర్ 11 (అనంత ప్రభ)
గంగాదేవిపల్లి సమీపంలో ఉన్న ఇగుడూరు గంగమ్మ ఆలయం వద్ద అక్రమంగా ఏర్పాటు చేసిన బెల్టు షాపును ఎక్సైజ్ అధికారులు సీజ్ చేశారు. ఆలయ సమీపంలో షెడ్డు వేసి అక్రమంగా మద్యం విక్రయాలు చేపట్టిన అంశంపై ఈ నెల 10న 'ఆలయ ప్రతిష్ట గంగ పాలు' శీర్షికన 'సాక్షి'లో వెలువడిన కథనానికి ఎక్సైజ్ సీఐ నాయుడు స్పందించారు. సిబ్బందితో కలసి బుధవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో బెల్టు షాప్ తెరిచి మద్యం విక్రయిస్తున్నట్లుగా గుర్తించి 10 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. షెడ్డును సీజ్ చేశారు. నిందితుడు సూర్యనారాయణను అదుపులోకి తీసుకున్నారు. అలాగే తాడిపత్రిలోని పాతకోట, వాహిని థియేటర్ సమీపంలో టున్న కల్లు దుకాణాల్లో నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపారు.

## సూపర్ సిక్స్ పథకాలే కాదు.. సభ కూడా సూపర్ హిట్ అయ్యింది

అనంతపురం, సెప్టెంబర్ 11 (అనంత ప్రభ)
అనంతపురం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాల తరహాలోనే అనంతపురం నిర్వహించిన సభ కూడా సూపర్ హిట్ అయ్యిందని.. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. బుధవారం అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్–సూపర్ హిట్ సభ విజయవంతమైన నేపథ్యంలో హొటల్ మాసినేని గ్రాండ్ లో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, టిడిపి అధ్యక్షులు, కూటమి నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీలు బికే పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ, ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అమిలినేని సురేంద్రబాబు, ఎమ్మెస్ రాజు, బండారు శ్రావణి శ్రీ, పల్లె సింధూర రెడ్డి, ఉమ్మడి జిల్లా టీడీపీ అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, వడ్డే అంజనప్ప, ఎడిసిసి చైర్మన్ ముంటిమడుగు కేశవ్ రెడ్డి, టిడిపి నాయకులు ఆలం నర-సానాయుడు, శ్రీధర్ చౌదరి, బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, టిడిపి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బివి వెంకటరాముడు కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ తాము ఊహించిన దానికన్నా



సభ ఇంకా గ్రాండ్ సక్సెస్ అయిందన్నారు. తాము రెండు లక్షల వరకు జనం అంచనా వేశామని.. కానీ 3లక్షలకు పైగా జనం వచ్చారన్నారు. ఇంతలా జనం తరలి రావడం వెనుక టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకుల కృషి ఉందన్నారు. సూపర్ సిక్స్ హామీలు అమలయ్యాయి కాబట్టి ప్రజలు కూడా భారీ సా-యిలో తరలివచ్చారన్నారు. ప్రజల్లో తమ ప్రభుత్వం పై విశ్వాసం పెరిగిందని.. అందుకే జనం వస్తున్నారన్నారు. సాధారణంగా ఒక పార్టీ ఏదైనా హామీలు ఇచ్చి అధికారంలోకి వస్తే.. ఐదేళ్లలో నె-రవేర్చడం చూస్తుంటాం.. కానీ మా కూటమి ప్రభుత్వం మాత్రం తొలి ఏడాదిలోనే ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి ప్రజల ముందుకొచ్చామన్నారు. ప్రజలిస్తున్న సహకారంతో భవిష్యత్తు వైపు ధైర్యంగా అడుగులు వేస్తున్నామని.. 2029 ఎన్నికలే లక్ష్యంగా ముందుకు సాగుతామని పల్లా శ్రీనివాసరావు అన్నారు. ప్రజలు మమ్మల్ని ఇంతలా ఆదరిస్తుంటే.. వైసీపీ నాయకులు మాత్రం.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు రావని బెదిరించి ఈ సభకు తాము తీసుకొచ్చామని విష ప్రచారం చేస్తున్నారన్నారు. బెదిరించి వందమందిని తీసుకురావచ్చు కానీ లక్షలాది మంది ప్రజలు ఎలా వస్తారని ప్రశ్నించారు. ఈ సభను దిగ్విజయం చేసిన మూడు పార్టీల నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. జగన్ అధికారంలో ఉండగా ఒక్కసారైనా ప్రజల్లోకి వచ్చారా.. అని నిలదీశారు. ప్యాలెస్‌లో ఉంటూ ఫేక్ ప్రచారాలు చేశారన్నారు. ఇప్పుడు కూడా అమరావతి, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, రైతుల విషయాల్లో అసత్యాలు ప్రచారం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జనం మధ్య ఉండే నాయకుడని... ఈ ప్రచారాన్ని ఎవరూ నమ్మరని పల్లా శ్రీనివాసవరావు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, మాజీ మేయర్ స్వరూప, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గాజుల ఆదెన్న, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, జనసేన నాయకులు అంకె ఈశ్వరయ్య కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

AP 4PG 09 12 2025 FRIDAY qxp_Layout 1 11-09-2025 10:44 PM Page 3











# ఆశ్చర్యపరుస్తున్న హైదరాబాదీ ఇడ్లీ



స్విగ్గీ ఆర్డర్లలో ఇడ్లీయే రాజానండి బాబూ.. అల్పాహారాల్లో ఇడ్లీకి ఉన్న క్రేజ్ అలాంటిదండి మరి..!

ఎందుకటే గత ఏడాది కాలంలో దేశవ్యాప్తంగా 3.3 కోట్ల ప్లేట్లను ఆ సంస్థ పంపిణీ చేసింది. అల్పాహార ప్రియుల్లో ఆ ఇడ్లీకి ఉన్న క్రేజ్ ఎంతో తన నివేదికలో వివరించింది. అంతేకాదు.. ఈ సిగ్గీ ద్వారానే హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి అరుదైన రికార్డు సొంత చేసుకున్నాడు. ఆ విశేషాలంటో చదివేద్దామా?

ఇడ్లీ.. ఇడ్లీ.. ఇడ్లీ.. అవును! ఇడ్లీకి ఉన్న క్రేజే వేరు. పూర్వకాలం నుంచి అల్పాహారంగా దీనినే తీసుకుంటున్నారు. ఇడ్లీ లేని హొటలూ ఉండదు. బెంగళూరు వాసులు రవ్వ ఇడ్లీలు, చెన్నై వాసులు నెయ్యి, పొడి ఇడ్లీలు ఇష్టపడితే.. హైదరాబాద్ వాసులు కారం పొడి, నెయ్యి, చట్నీలతో కూడిన ఇడ్లీలు ఇష్టపడతారు. అందుకే ఈ ఇడ్లీలకు ఎక్కడైనా డిమాండ్ ఉంటుంది. వీటి ద్వారా హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి ఓ అరుదైన రికార్డును సొంతం చేసుకున్నాడు.

ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ ద్వారా గత ఏడాది కాలంగా రూ.ఆరు లక్షలను కేవలం ఇడ్లీల కోసమే ఖర్చు చేశాడంట. ఇడ్లీలంటే తనకు ఎంత ఇష్టమో ఈ రికార్డు ద్వారా నిరూపించాడు. తన కోసమే కాదు.. తన కుటుంబసభ్యులు, స్నేహితుల కోసం ఏడాది మొత్తంలో 8428 ప్లేట్ల ఇడ్లీలను ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేశాడు. ఒక్క హైదరాబాద్‌లోనే కాదు.. తాను ఎక్కడికి వెళితే అక్కడ స్విగ్గీలో ఆర్డర్ ఇచ్చేయడం ఈయనకు అలవాటు.

ప్రపంచ ఇడ్లీ దినోత్సవం నాడు ఇడ్లీ ఆర్డర్లపై నిర్వహించిన అధ్యయన నివేదికను స్విగ్గీ సంస్థ విడుదల చేసింది. మరోవైపు ఈ సంస్థ గత ఏడాదికాలంలో దేశవ్యాప్తంగా 3.3 కోట్ల ప్లేట్ల ఇడ్లీలను పంపిణీ చేసినట్టు తెలిపింది. ఆ నివేదిక ప్రకారం ఎక్కువ ఇడ్లీలను ఆర్డర్ చేసిన నగరాల్లో బెంగళూరు, హైదరాబాద్, చెన్నై మొదటి మూడు స్థానాల్లో నిలిచినట్టు తెలిపింది.

కోల్‌కతా, కొచ్చి, ముంబై, కోయంబత్తూరు, పుణే, వైజాగ్, ఢిల్లీ నగరాలు నాలుగు, ఐదు, ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది, పది స్థానాల్లో ఉన్నాయి. చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, కోయంబత్తూరు, ముంబై వాసులు డిన్నర్‌గా కూడా ఇడ్లీని ఎక్కువ ఇష్టపడుతున్నట్టు స్విగ్గీ తన సర్వేలో వెల్లడించింది.

చాలా మంది రాత్రి పూట టిఫిన్‌చేసే వాళ్లు కూడా ఇడ్లీపైనే మక్కువ చూపిస్తున్నట్టు ఫుడ్ డెలవరీ సంస్థ స్విగ్గీ పేర్కొంది. అయితే అల్పాహార ఆర్డర్స్‌లో మసాలా దోశ మాత్రం ఫస్ట్ ప్లేస్‌లో ఉంటే, ఇడ్లీ దానిని అనుసరిస్తోంది.

# మామిడిపండుతో టేస్టీ అండ్ సింపుల్ రెసిపీలు

సీజనల్ ఫ్రూట్ మామిడిపండు. వేసవిలో మాత్రమే దొరికే ఈ పండును కచ్చితంగా తినమని చెబుతారు పోషకాహార నిపుణులు. విటమిన్ సి, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటో న్యూట్రియెంట్లు అధికంగా ఉంటాయి. ఇది తినడం వల్ల మన శరీరం ఇనుమును సులువుగా శోషించుకుంటుంది. జీర్ణ క్రియను మెరుగుపరుస్తుంది. రోగనిరోధక వ్యవస్థకు మామిడిపండు ఎంతో అవసరం. అలాగే బరువు తగ్గించే డైట్ లో కూడా ఇది ఒక భాగం. వీటిని తింటూ బరువును సులువుగా తగ్గొచ్చు. వైద్యులు కూడా ఆరోగ్యకరమైన ఆహారాన్ని తింటూ బరువు తగ్గమని సూచిస్తారు. మామిడి పండుతో సింపుల్‌గా చేసుకునే రెసిపీలు ఇవిగో. వీటిని పెద్దగా వండాల్సిన అవసరం లేదు.

మామిడిపండు ఓట్స్ స్మూతీ

ఓట్స్ – రెండు స్పూన్లు
మామిడిపండు – ఒకటి
చియా సీడ్స్ – ఒక స్పూన్
నీళ్లు – ఒక గ్లాసు

తయారీ ఇలా

1. స్టవ్ మీద కళాయిని పెట్టి అందులో ఒక గ్లాసు నీరు వేయాలి.
2. ఆ నీళ్లలో ఓట్స్, చియా సీడ్స్ వేసి ఉడికించాలి అవి మెత్తగా అయ్యాక చల్లారనివ్వాలి.
3. ఈ మొత్తం మిశ్రమాన్ని బ్లెండర్లో వేసి జ్యూస్ లా చేసుకోవాలి. 4. ఆ మిశ్రమాన్ని ఒక గ్లాసులో వేసి పైన మామిడి పండు ముక్కలను వేసుకోవాలి. మామిడి పండు ఓట్స్ స్మూతీ రెడీ అయినట్టే.

కొబ్బరితో మామిడిపండు ఓట్ మిల్

లేత కొబ్బరి – 50 గ్రాములు
కొబ్బరి పాలు – అర గ్లాసు
ఓట్స్ – అర కప్పు
మామిడిపండు ముక్కలు – అరకప్పు
డ్రై ఫ్రూట్స్ తరుగు – గుప్పెడు
తేనె – ఒక స్పూను
యాలకుల పొడి – చిటికెడు

1. ఒక గిన్నెలో పైన చెప్పిన అన్ని పదార్థాలను వేసి బాగా కలిపి రాత్రంతా ఉంచాలి.
2. గిన్నెపై మూత పెట్టడం మర్చిపోవద్దుచ లేదా ఫ్రిడ్జ్ లో పెట్టినా మంచిదే.
3. ఉదయం లేచాక వాటిని అల్పాహారంగా తింటే ఆరోగ్యానికి మంచిది. రుచి కూడా అదిరిపోతుంది.

మామిడి సలాడ్

వర్జిన్ ఆలివ్ ఆయిల్ – ఒక స్పూను
పాలకూర – గుప్పెడు
మామిడిపండు – ఒకటి
తేనె – ఒక స్పూను
మిరియాల పొడి– చిటికెడు

1. పాలకూర ఆకులను బాగా కడిగి సన్నగా తురుముకోవాలి.
2. మామిడిపండును కూడా సన్నగా తరగాలి.
3. సలాడ్ చేయడానికి ఒక గిన్నెను తీసుకొని అందులో ఆలివ్



ఆయిల్ వేసి గిన్నె కింద అడుగుభాగానికి బాగా పట్టించాలి.
4. ఆ గిన్నెలో పాలకూర తరుగును, మామిడిపండు తరుగును వేయాలి.
5. వాటిని బాగా కలపాలి. తేనే, పెప్పర్ కూడా చల్లి బాగా కలుపుకోవాలి.
6. ఆలివ్ ఆయిల్‌ను పైన చల్లుకొని సలాడ్ తినాలి.

ఈ మామిడి సలాడ్ కంటికి, చర్మానికి, మెదడుకు, కాలేయ పనితీరుకు మేలు చేస్తుంది.

# దగ్గుతో బాధపడుతుంటే కేవలం 10 నిమిషాల్లో ఇలా సిరప్‌ను ఇంట్లోనే తయారు చేసుకోండి

వాతావరణంతో పాటు వచ్చే రోగాల్లో ముఖ్యమైనవి జలుబు, దగ్గు, జ్వరం, అలెర్జీలు. వీటిలో అతి సాధారణంగా జలుబు, దగ్గు ఎక్కువ మందిని ప్రభావితం చేస్తాయి. మార్కెట్లో దొరికిన దగ్గు సిరప్‌లనే ఎక్కువ మంది వినియోగిస్తారు. అయితే పూర్వం ఈ దగ్గు సిరప్‌లు ఏవి ఉండేవి కాదు. వారు ఇంట్లోనే దగ్గుకు ఔషధాన్ని తయారు చేసుకొని తాగేవారు. కేవలం కొన్ని నిమిషాల్లోనే ఇది తయారైపోతుంది. ఎలాంటి సైడ్ ఎఫెక్టులూ ఉండవు. కాబట్టి సహజ పద్ధతిలో మీరు కూడా ఇంట్లోనే ఇలా దగ్గు సిరప్ తయారు చేసుకొని తాగితే మంచిది.

ఇంట్లోనే దగ్గు ఔషధం తయారీకి ఐదు పదార్థాలు కావాలి. తేనే, మిరియాలు, తులసి, అల్లం, నిమ్మకాయ వంటి వాటితో ఈ ఔషధాన్ని తయారు చేస్తారు. వీటన్నింటిలో కూడా విటమిన్ సి, యాంటీ



ఆక్సిడెంట్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో నొప్పిని, మంటను నయం చేస్తాయి. శ్వాసకోశ సమస్యలను దూరం చేస్తాయి. చల్లని వాతావరణంలో వచ్చే వ్యాధులతో పోరాడుతాయి. వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి.

తయారీ ఇలా..

ఈ దగ్గు సిరప్ తయారు చేయడానికి ముందుగా కళాయిని స్టవ్ మీద పెట్టండి. ఆ కళాయిలో ఒక కప్పు నీరు, రెండు టేబుల్ స్పూన్ల అల్లం తరుగు, తరిగిన నిమ్మకాయ ముక్కలను వేయండి. మిశ్రమం సగానికి తగ్గేవరకు చిన్న మంట మీద మరిగించండి. తరువాత అర స్పూను మిరియాల పొడిని జోడించండి. అందులోనే నాలుగు తులసి ఆకులు వేసి మరిగించండి. తర్వాత స్టవ్ కట్టేయండి. గోర–ువెచ్చగా మారాక ఒక స్పూను తేనెను అందులో కలపండి. ఆ మిశ్రమాన్ని ఒక సీసాలో వేసి భద్రపరుచుకోండి. మూడు పూటలా భోజనం చేశాక ఒక టేబుల్ స్పూన్ ఔషధాన్ని తాగండి. ఇలా వారం రోజులపాటు ఈ ఔషధాన్ని సేవిస్తే దగ్గు సహజసిద్ధంగానే తగ్గిపోతుంది. సాధారణంగా వచ్చే దగ్గు అయితే ఈ ఔషధాలకు నయం అవుతుంది. ఈ ఔషధానికి దగ్గు నయం కాకుండా ఉంటే అది తీవ్రమైనదిగా పరిగణించవచ్.చు అప్పుడు వైద్యులను కలిసి అల్లోపతి మందులను వాడండి.

దగ్గు మందుల వల్ల తీవ్రమైన సైడ్ ఎఫెక్టులు వస్తున్నట్టు ఇప్పటికే ఎన్నో వార్తలు వచ్చాయి. కొన్ని దేశాల్లో కొన్ని రకాల దగ్గు మందులను నిషేధించారు. దానికి కారణం అందులో వాడుతున్న కొన్ని రసాయన సమ్మేళనాలే. ఇలా ఇంట్లోనే సహజసిద్ధంగా దగ్గు ఔషధాన్ని తయారు చేసుకుంటే, ఎలాంటి సైడ్ ఎఫెక్టులు ఉండవు. చెడు ప్రభావాలు పడవు. ఈ మందు మీకు సరిగా పనిచేయకపోయినా, దీనివల్ల కలిగే నష్టం మాత్రం ఉండదు. కాబట్టి ఒకసారి దగ్గుకు ఈ ఔషధాన్ని తయారు చేసుకొని వాడి చూడండి. మీకు దీని వల్ల దగ్గు తగ్గితే భవిష్యత్తులో అల్లోపతి మందులు వాడాల్సిన అవసరం ఉండదు.

# మామిడిపండుతో మిల్క్‌షేక్.. వెరీ

పాలు ఆరోగ్యానికి చాలా మంచిది. ఏకాలమైనా వీటిని తీసుకోవాల్సిందే. అయితే, ఎండాకాలంలో పాలని వేడిగా తీసుకునే బదులు చల్లగా తాగితే బావుంటుంది కదా. అందుకే బెస్ట్ సమ్మర్ స్పెషల్ 5 మిల్క్ షేక్స్ చూడండి. వీటిని మీ డైట్‌లో చేర్చుకోండి.

డేట్ వాల్‌నట్ మిల్క్ షేక్

కావాల్సిన పదార్థాలు..

6 ఖర్జూరాలు 1 టేబుల్ స్పూన్ ఎండు ద్రాక్ష, 5 వాల్‌నట్స్ 1 కప్పు చల్లని పాలు.
తయారీ విధానం.. గిన్నెలో ఖర్జూరం, వాల్‌నట్స్, ఎండుద్రాక్ష వేయాలి. అరకప్పు వేడి నీటిని పోసి వాటిని 15 నిమిషాల పాటు నానబెట్టండి. నీటిని తీసి డేట్స్, వాల్‌నట్స్, ఎండుద్రాక్షలు వేసి బ్లెండ్ చేయండి. 1 కప్పు చల్లని పాలని బ్లెండర్ పోసి బాగా కలపండి. అంతే డేట్ వాల్‌నట్ మిల్క్ షేక్ రెడీ.

యాపిల్ బనానా మిల్క్ షేక్..
కావాల్సిన పదార్థాలు..

1 చిన్న ఆపిల్, 1 అరటిపండు, అర టీస్పూన్ యాలకుల పొడి, 1 కప్పు పాలు, 1 టేబుల్ స్పూన్ తేనె.

తయారీ విధానం..

యాపిల్, అరటిపండు తొక్కని తీసి ముక్కలుగా కట్ చేసి బ్లెండర్‌లో వేయండి. ఇప్పుడు తేనె, యాలకుల పొడి కూడా వేయాలి. దీనంతటిని మెత్తగా మిల్క్‌షేక్‌లా అయ్యే వరకూ బ్లెండ్ చేసి సర్వ్ చేయడమే.

మ్యాంగో మిల్క్ షేక్..
కావాల్సిన పదార్థాలు..
1 మామిడి పండు 1 కప్పు పాలు, 5 జీడిపప్పులు, 1 టేబుల్ స్పూన్ తేనె, చిటికెడు కుంకుమ



పువ్వు, తయారీ విధానం..

ఇప్పుడు బ్లెండర్‌లో మామిడిపండు, పాలు, జీడిపప్పు, చక్కెర, కుంకుమపువ్వు వేయండి. మెత్తగా షేక్‌ల చేయండి. దీనిని గ్లాసులో పోసి మామిడి పండు ముక్కలతో గార్నిష్ చేయండి.

డ్రై ఫ్రూట్ మిల్క్ షేక్..

డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా మంచిది. అందుకే, సమ్మర్‌లోనూ వీటిని షేక్స్‌లో వాడొచ్చు. అందుకోసం ఏమేం కావాలంటే..

10 జీడిపప్పులు, 5 బాదంపప్పులు, 5 పిస్తా పప్పులు 1 టీ స్పూన్ నానబెట్టిన ఎండుద్రాక్ష, 1 కప్పు పాలు 2 టీ స్పూన్ చక్కెర మీరు మరింత హెల్దీగా తాగాలనుకుంటే తేనె కూడా తీసుకోవచ్చు. చిటికెడు కుంకుమపువ్వు.
తయారీ విధానం.. ఓ గిన్నెలో జీడిపప్పు, బాదం, పిస్తా వేసి పావు కప్పు పాలు పోసి 10 నిమిషాలు నాననివ్వండి. ఇప్పుడు మిగిలిన పాలతో కలిపి బ్లెండ్ చేయండి. ఇప్పుడు కుంకుమపువ్వు, తేనె కూడా వేసుకి మెత్తగా మిల్క్ షేక్ చేసుకోండి. అంతే టేస్టీ మిల్క్ షేక్ రెడీ అయినట్లే.

# వేసవి తాపాన్ని తగ్గించి చల్లగా ఉంచే సూపర్ ఫుడ్స్



సూర్యుడి నెత్తి మీదకు చేరి చెమటగా మారి నాట్యమాడేస్తున్నాడు. వేసవి ఉక్కపోత నుంచి బయట పడటం చాలా కష్టం. కొంతమందికి అయితే చెమటలు కారుతూనే ఉంటాయి. ఫ్యాన్, ఏసీ, కూలర్ ముందే కూర్చుని సేద తీరతారు. చల్లని ఐస్ క్రీమ్స్, డ్రింక్స్ తాగితే పొట్ట కూడా హాయిగా ఉంటుంది.
కొన్ని ఆరోగ్యకరమైన ఆహారాలు ఈ వేసవిలో శరీరానికి సరిపోకపోవచ్చు. కానీ కొన్ని మాత్రం శరీరాన్ని చల్లగా ఉంచుతాయి. వేడిని సహజంగా తగ్గించడంలో మీకు సహాయపడే కొన్ని సూపర్ ఫుడ్స్ ఇవే. వీటిని తీసుకుంటే మండే ఎండలో కూడా చల్లగా ఉండవచ్చు.

- ఖుస్ గడ్డి నుంచి తయారు చేసేది ఖుస్ షర్బత్. ఇది మిమ్మల్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. అధిక వేడి వల్ల కళలు ఎర్రగా మంటలు అనిపిస్తాయి. ఆ ఫీలింగ్ తగ్గాలంటే ఖుస్ షర్బత్ తాగాల్సిందే.

- శరీరాన్ని చల్లబరిచే మరొక అద్భుతమైన పదార్థం సబ్జా. ఒక బాటిల్ నీళ్ళలో సబ్జా గింజలు వేసుకుని తాగుతూ ఉంటే చాలా బాగుంటుంది.


- కోకుమ్ జ్యూస్ తాగితే శరీరంలోని వేడి, మంట తగ్గించడానికి ఇదొక గొప్ప మార్గం. శరీరాన్ని చల్లబరుస్తుంది. నిర్జలీకరణాన్ని తగ్గిస్తుంది. వడదెబ్బ నుంచి రక్షణగా నిలుస్తుంది.

- బార్లీ నీరు నిర్జలీకరణాన్ని నివారించడంలో సహాయపడుతాయి. పుదీనా, కొత్తిమీర ఆకులు శరీరంలోని వేడిని తొలగిస్తాయి. శరీరంలోని వ్యర్థాలను తొలగించేస్తాయి.

ఇవి మీకు చల్లదనాన్ని మాత్రమే కాదు ఆరోగ్యాన్ని ఇస్తాయి. వేసవిలో ఈ ఉత్తమమైన ఆహారాలు చాలా తేలికగా ఉంటాయి. మిమ్మల్ని రిఫ్రెష్ గా ఉంచుతాయి. వేడిని దూరం చేస్తాయి. ఇవే కాదు కాలానుగుణమైన పండ్లు, కూరగాయలు తీసుకుంటే దాహాన్ని తీర్చేస్తాయి. ఇవే కాదు కొబ్బరి నీళ్ళు, పుచ్చకాయ, మజ్జిగ, కొత్తిమీర ఆకులు, పుదీనా ఆకులు, కీరదోస తీసుకున్నా మంచిది. కొబ్బరి నీళ్ళు తీసుకోవడం వల్ల శరీరం కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్‌ని తిరిగి భర్తీ చేస్తుంది. తక్షణ శక్తిని అందిస్తుంది.

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే ఆషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యాడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్ట్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com